
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సెల్ నెం. 9949010118
నందన్ ఎలక్ట్రానిక్స్
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ

Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 183 | ది. 24-9-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 183 | Date : 24-9-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# మెడికల్ కాలేజీలపై చౌకబారు రాజకీయమా...?

## పేదలకు మేలు చేసేలా పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీలు

- గతం కంటే కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు
- రెండేళ్లల్లో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి
- పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదు
- ఫేక్ ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరు
- మెడికల్ కాలేజీల నిర్మాణంపై లెక్కలతో అసెంబ్లీలో వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం రెండేళ్లల్లో పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం అంశాన్ని సీఎం ప్రస్తావించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంలోని వాస్తవాలను సభ ముందు ఉంచారు. వైసీపీ అసత్య ప్రచారాలను అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎండగట్టారు. కాలేజీల నిర్మాణం, సీట్ల సంఖ్య, పేదలకు వైద్య సదుపాయాలు వంటి అంశాలను లెక్కలతో సహా వివరించారు. పీపీపీ మెడికల్ కాలేజీల నిర్మాణంపై సభలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."చరిత్ర తెలియని వారు రాజకీయం కోసం మెడికల్ కాలేజీల నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైద్యారోగ్య రంగంలో మౌళిక సదుపాయాల కల్పన వేగంగా జరగాలంటే పీపీపీ విధానం అవసరం. 1996లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఆరు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉంది. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే విధానాన్ని అప్పట్లోనే మేం అమలు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 38 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలో 18, ప్రైవేట్ రంగంలో 18, ఎయిమ్స్ మెడికల్ కాలేజీ, గీతమ్స్ యూనివర్శిటీలో మరో మెడికల్ కాలేజీ ఉంది. ఫేక్ న్యూస్ ఫేక్ ప్రచారంతో మెడికల్ కాలేజీలపై ప్రజలను కొందరు మభ్యపెడుతున్నారు." అని సీఎం అన్నారు.

**మెడికల్ కాలేజీలపై వాస్తవాలివిగో...** "విభజన జరిగాక.. ఏపీకి మా హయాంలో 1,819 మెడికల్ సీట్లను తెచ్చాం. 2014-19 మధ్య కాలంలో 1,212 సీట్లు వస్తే, 2024-25లో మరో 607 సీట్లు తీసుకొచ్చాం. గత పాలకులు 2019-2024 మధ్యన కేవలం 452 సీట్లు మాత్రమే తేగలిగారు. గత ప్రభుత్వం రూ.8480 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తామని చెప్పింది. ఐదేళ్లల్లో వాళ్లు పెట్టిన ఖర్చు కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే. ఇది మొత్తం ఖర్చులో 18 శాతం. కూటమి అధికారంలోకి వచ్చాక.. 15 నెలల కాలంలోనే రూ.787 కోట్లు ఖర్చు పెట్టాం. ఇది మొత్తం ఖర్చులో 9 శాతం. 5 ఏళ్లలో 18 శాతం మాత్రమే ఖర్చు చేసిన వాళ్లు... ఏడాదిలోనే 9 శాతం ఖర్చు పెట్టిన మాపై నిందలేస్తున్నారు. గత పాలకుల తరహాలో కాలేజీల నిర్మా ణం చేపడితే.. మరో 15 ఏళ్ల సమయం పడుతుంది. అప్పటి వరకు కాలేజీలు ప్రారంభించవద్దా..? పేదలకు సేవలు అందించ వద్దా..? పార్వతీపురం కాలేజీకి అసలు టెండర్లే పిలవలేదు.. కానీ నిర్మించే శామని ప్రచారం చేసుకుంటున్నారు." అని చంద్రబాబు ఆక్షేపించారు.

**కన్వీనర్ కోటా పెంచాం..** "గత ప్రభుత్వ విధానం ప్రకారం కన్వీనర్ కోటాలో ప్రతి కాలేజ్ లో 64 సీట్లు మాత్రమే ఉంటే... కూటమి ప్రభుత్వం 75 సీట్లు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వానికంటే.. ప్రతి కాలేజీలో 11 సీట్లు ఎక్కువగా పేదలకు అందుబాటులోకి తెస్తున్నాం. మొత్తంగా పీపీపీ విధానంలో నిర్మించే 10 కాలేజీల్లో కన్వీనర్ కోటాలో అదనంగా 110 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మా విధానం వల్ల కన్వీనర్ కోటా సీట్లు పెరిగాయి. ఇదీ పేదలపై కూటమి ప్రభుత్వానికున్న అభిమానం, చిత్తశుద్ధి. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు చౌకబారు రాజకీయాలు చేస్తున్నారు.. దుష్ప్రచారం చేపడుతున్నారు. మేం ఆ స్థాయికి దిగజారలేం. విమర్శలు చేసేవాళ్లు పీపీపీ అంటే ఏంటో తెలుసుకోవాలి. 33 ఏళ్ల తర్వాత కాలపరిమితి ముగియగానే ఆ ప్రాజెక్టు ప్రభుత్వానికి తిరిగి వస్తుంది. జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు కాలపరిమితి ముగిశాక ఇప్పుడు ప్రభుత్వం చేతికి వచ్చేసింది. యూపీ, ఒడిషా, ఝూర?ండ్ రాష్ట్రాలు పీపీపీ పద్ధతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నాయి.

# సమ్మక్క- సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టం : సీఎం రేవంత్ రెడ్డి

- మేడారం సమ్మక్క- సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సీఎం
- స్థానిక పూజారులు, పెద్దలతో ఆలయ అభివృద్ధి పనులపై సీఎం సమీక్ష
- మహాజాతర నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంకల్పించిన ప్రభుత్వం





**ములుగు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** అసలైన అభివృద్ధి అంటే గిరిజనుల జీవనస్థితి మెరుగుపరచడమేనని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గిరిజనులకు అదనంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని తెలిపారు. దశాబ్దాలపాటు గిరిజనులకు అన్యాయం జరిగిందని, తాము సరిదిద్దాలని భావించామని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం, పాలనలో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు ఆ దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందని వెల్లడించారు. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేదని, నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్న సీఎం రాతి కట్టడాలు కూడా వందల ఏళ్లు నిలబడి ఉంటాయన్నారు.

**రామప్ప ఆలయం స్ఫూర్తిగా :** పాలంపేటలోని రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. రాతి కట్టడమైతేనే సమ్మక్క- సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తుందని అన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుంభమేళాకు వేల కోట్లు ఇచ్చే కేంద్రప్రభుత్వం మేడారం జాతరకు ఎందుకు ఇవ్వట్లేదు? అని బహిరంగ సభలో ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆలయాలు మాత్రమే కాదు సమ్మక్క-సారలమ్మ ఆలయం వైపు కూడా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని తెలిపారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు అని గుర్తుచేశారు. ఫిబ్రవరి 6, 2023న మేడారం నుంచే తన పాదయాత్ర మొదలుపెట్టానని రేవంత్? చెప్పారు. సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**రాతి కట్టడాలతోనే నిర్మాణాలు :** మేడారం ఆలయ అభివృద్ధిపై స్థానికుల అభిప్రాయాలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చానని, 100 రోజుల్లో పనులు మొత్తం పూర్తయ్యేలా అధికారులు చూడాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించామని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, రాబోయే వందరోజులు నిష్ఠతో పనులు పూర్తి చేయాలని అన్నారు. మేడారం ఆలయ అభివృద్ధిపై సమీక్షించిన సీఎం గద్దెల విస్తరణ డిజైన్లను ఆవిష్కరించారు. ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు.

**బంగారం సమర్పించిన సీఎం :** అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం అమ్మవార్లకు 68 కిలోల నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్?, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**గద్దెల విస్తరణ, మార్పుల సూచనలు :** మేడారం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులు, పూజారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గద్దెల విస్తరణ, దేవస్థాన అభివృద్ధి ప్రణాళికలపై పూజారులతో రేవంత్? రెడ్డి మాట్లాడారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, పూజారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మార్పుల డిజైన్, గద్దెల విస్తరణకు తుది సూచనలు చేశారు. చర్చల అనంతరం అభివృద్ధి పనుల డిజిటల్ ప్లాన్‌ను సీఎం విడుదల చేశారు. సమీక్ష అనంతరం అక్కడే జరిగిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. మహా జాతర నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

# 2019-24 లో అక్రమ కేసులపై మండలిలో చర్చ

- పొలిటికల్, మీడియా, అమరావతి ఉద్యమకారులపై అత్యధికంగా కేసులు
- తర్వాతి కార్యాచరణపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం
- మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



**అమరావతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తన పైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు నేను హాజరయ్యానని అన్నారు. గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను లా ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసనమండలిలో వెల్లడించారు. ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై కూడా కేసులు పెట్టారని ఆమె చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు అని ఆమె విమర్శించారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్ లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయి అని వివరించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని హోంమంత్రి తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, వారు గుర్తించాల్సింది ఒక్కటే %-% మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయి అని హోంమంత్రి స్పష్టం చేశారు.


**కోర్టు ప్రకటన**

In the Court of the Ist Addl. Junior Civil judge at Vijayawada
O.S No: 1515/2021
Between:-
Nalam Mohan Krishna Tagore S/o Venkateswarlu, Canal Road, Vijayawada-1 ....... Plaintiff
And
Pattela Paravathamma and 3 others ........ Defendants
D2: Smt. Pattela Sridevi, W/o Srinivasarao, Hindu, aged 57 years, properties
D4 : Smt. Kammila Sandhya D/o Srinivasarao, W/o Kishore, Hindu, aged 37 years, properties, Residents Of 2& 4 defendands : D.No: 40-9-19/1, 3B1, Near Gupta Kalayana mandapam, Municipal Employees Colony, Venkateswara puram, Benz Circle, Vijayawada-10 ...2nd & 4th Defendants

పై నెంబరు దావాలో 2వ మరియు 4వ ప్రతివాదులకు దావా సమన్లు లను అందజేయు నిమిత్తం ది.14-10-2025 వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు 2వ మరియు 4వ ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోగలరు. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 14-10-2025
ఇట్లు:-
యస్.హెచ్.యస్.వి.విజయలక్ష్మి
యస్.గీతాదేవి
వాది తరుపు న్యాయవాదులు,
విజయవాడ ఫోన్:9247959826


# వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు!

- విద్యారంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా వైసీపీ వాకౌట్ చేసిన పరిస్థితి!
- ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై మండలిలో వైసీపీ దుష్ప్రచారంపై మంత్రి నారా లోకేష్ కౌంటర్



**అమరావతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయులు పెట్టి.. ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై మండలిలో వైసీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా.. ఛైర్మన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. బీఏసీలో ఈ అంశంపై చర్చకు ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం దిగేనాటికి రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టారు. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు ఎగ్గొట్టారు. ఆర్టీఎఫ్ కింద 3వేల కోట్లు పెండింగ్ లో పెట్టారు. ఎంటీఎఫ్ కింద 895 కోట్లు పెండింగ్ లో పెట్టారు. 2024-25 ఏడాదికి వచ్చేసరికి కూటమి ప్రభుత్వంలో రూ.1,200 కోట్లు విడుదల చేశాం. పెండింగ్ లో ఉన్న రూ.1,400 కోట్లు వచ్చే మూడు నెలల్లో విడుదల చేస్తాం. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టి ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని కౌంటర్ ఇచ్చారు. దీనిపై వైసీపీ మండలి పక్షనేత బొత్స చర్చకు పట్టుబట్టగా.. బీఏసీలో ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని మంత్రి ఎండగట్టారు. కనీసం ఈ అంశాన్ని అడగలేదని చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై చర్చకు సిద్ధమని, సభను వైసీపీ సభ్యులు తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ డొల్లతనం బయటపడుతుందనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల అంశాన్ని బీఏసీలో లేవనెత్తలేదని చెప్పారు. విద్యారంగంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. దీనిపై చర్చకు సిద్ధం. సరైన ఫార్మాట్ లో రావాలని సూచించారు. బొత్స స్పందిస్తూ.. సభలో పరుషపదాలు వినియోగించరాదని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. పరుషపదాలు ఏం వినియోగించానో చెప్పాలని, ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదన్నారు. బొత్స గారని తాను సంబోధించానని స్పష్టం చేశారు. అందరినీ తాను గౌరవిస్తానని చెప్పారు.

# సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకే సాధ్యం

- వృత్తి విలువలే ప్రామాణికంగా గురువులు
- పదవీ విరమణ సభలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్



**రామచంద్రపురం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** తమ విద్యా బోధనల ద్వారా సమాజాన్ని మార్చగలిగే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక ఎన్.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో రత్నంపేట హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎన్ఎస్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఇరువురు ఉపాధ్యాయులు పదవి విరమణ అభినందన సత్కార సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని, దేశానికి ఉత్తమ తరాన్ని అందించే శక్తి ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని అన్నారు. మూడున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించి, ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకం చేసి పదవి విరమణ పొందిన విత్తనాల సుబ్బారావు(గెజిటెడ్ హెడ్మాస్టర్) కాదా శ్రీరాములు( ఎస్ ఎస్ ) సేవలు ఆదర్శనీయమని ప్రసంసించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్.కె పి పి ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ సలాది నాయుడు మాస్టర్, ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్, ఎంఈఓ 2 వాసంశెట్టి నాగేశ్వరి, గరికపాటి సూర్యనారాయణ, తదితరులు మాట్లాడుతూ విద్యా రంగానికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనందకరమన్నారు. విద్యార్థులకు విలువలుతో కూడిన విద్యను నేర్పించి,ఈ దేశ భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుల సేవలు గర్వానీయం అన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఇరువురు ఉపాధ్యాయులను పూలమాలలు, దుస్సాలువాలతో సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను అభినందించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గూగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. యువజన & స్పోర్ట్స్ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మంగళ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారిణి సౌమ్యని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఇటీవల అఖిల భారత ఫుట్ బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారుణి అవార్డు, మెడల్స్ ను ముఖ్యమంత్రికి చూపించగా ఫుట్‌బాల్ లో సౌమ్య కనబర్చిన విశిష్ట ప్రతిభను చూపించిన అభినందించారు. ఈ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్నస్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.మోహమ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాళ్గుణ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలను అందించే మార్గదర్శకులు.

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**






**జవహర్ నగర్, సెప్టెంబర్ 23:(వార్తా ప్రభ)**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్స్ కు సన్మానం చేయడం జరిగినది. ఈ యొక్క మీటింగ్ టి పి టి ఎల్ ఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కర్నె సురేందర్ అధ్యక్షతన గీతాంజలి హై స్కూల్ ఆడిటోరియం జవహర్ నగర్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలను అందించే మార్గదర్శకులు, అని అన్నారు.ఈరోజు ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో చాలా ముఖ్యమైనదని ఉపాధ్యాయులు లేనిది ఏ రంగం కూడా నడవలేదు. కాబట్టి ఈ సమాజం ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ జెడ్ పి హెచ్ ఎస్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మహమ్మద్ ఆజముద్దీన్ హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 60 శాతం పిల్లలు ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్నారు. కావున ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర మన రాష్ట్రంలో ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయకుమార్, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్, గీతాంజలి హై స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కరస్పాండెంట్ కృష్ణ, టిపిటిఎల్ఎఫ్ కాప్రా మండల నాయకులు నాగరాజు, ప్రవీణ్ , గులాపురం ఉపేందర్, మురళి, భవాని లిటిల్ రోజ్ హై స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

# "దసరా ఉత్సవాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించిన ఎమ్మెల్యే".

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**

**పాల్గొన్న అధికారులు, కాంగ్రెస్ లీడర్లు.**





**ఎల్బీనగర్ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దసరా,నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,పోలీసు అధికారులు,మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.రావణ దహనం సందర్భంగా గాంధీ విగ్రహం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు జరిగే దుర్గామాత ఊరేగింపుకు మార్గమధ్య గుంతలను పూడ్చి,విద్యుత్ దీపాలు, లైటింగ్,బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం జూనియర్ కళాశాల ఆవరణను పరిశీలించి అధికారులు, నాయకులతో కలిసి పలు సూచనలు చేశారు.

# మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోండి

**కాంగ్రెస్ మైనార్టీ నేత ఎండి అన్వర్ షరీఫ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 (వార్తాప్రభ):**మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు పథకాలను మైనారిటీలు వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డి.అన్వర్ షరీఫ్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల కోసం మైనార్టీ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ లు కొత్త రెండు పథకాలు ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు.ఈ పథకాలను అర్హులైన మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు,వితంతువులు,అనాథ మహిళలకు రూ.50 వేల రూపాయలను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు.రేవంత్ అన్న కా సహారా కింద ఫకీర్,దూదేకుల,వంటి వెనుకబడిన వర్గాలకు మరో లక్ష రూపాయలు గ్రాంట్ తో మోపేడ్స్ ఇవ్వనుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అర్హులైన వారు 19 సెప్టెంబర్ నుండి నుండి అక్టోబర్ 6 వరకు tgobmms.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలులి ఆధార్ కార్డు,ఫుడ్ సెక్యూరిటీ కార్డు,పాన్ కార్డు,ఫోటోలు,ఇన్కమ్ సర్టిఫికెట్,అప్షనల్ విడాకుల సర్టిఫికెట్,డెత్ సర్టిఫికెట్ లతో దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాలను మైనారిటీలు వినియోగించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డి.అన్వర్ షరీఫ్ కోరారు.

# అనురాగ్ లో ఘనంగా "ఓనమ్" పండుగ







**కాప్రా, సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాప్రా, యెల్లారెడ్డిగూడ లో కల "అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల" యందు మంగళ వారం మళయాళీయుల పండుగ అయిన "ఓనం పండుగ" ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులు గా సౌత్ ఇండియన్ బ్యాంక్ ఎస్.అర్. నగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ సుహా థామస్ మరియు బ్రాంచ్ మేనేజర్ డెన్నీ మేథ్స్ మరియు జాయ్ అలుకస్ లు పాల్గొన్నారు. ముందుగా సుహా థామస్ మరియు అనురాగ్ డైరెక్టర్ బిందు జ్యోతి ప్రజ్వలన కావించారు. డా. లాల్ కృష్ణ మణికంఠ, పి.జనార్దన్ మరియు శ్రీమతి. అశ్వతి, అనురాగ్ శ్రేయోభిలాషులను మానసిక దివ్యాంగులు పుష్పగుచ్ఛమును ఇచ్చి వేదిక మీదకు ఆహ్వానించారు.ఇందులో భాగంగా స్పెషల్ టీచర్ ప్రసన్న ఓనం విశిష్టతను గురించి వివరించారు.శ్రీమతి సుహా థామస్ అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమములో సౌత్ ఇండియన్ బ్యాంకు తరపున పాలు పంచుకొనడము సంతోషముగా వున్నదని తెలిపారు. ఈ ప్రత్యేక పిల్లలకు సేవలందించుచున్న టీచర్స్ ను, సిబ్బందిని మరియు మేనేజ్ మెంట్ ను అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా ప్రత్యేక అవసరాల పిల్లలు సోలో, గ్రూప్



డాన్స్ మరియు ప్రత్యేకంగా ప్రసన్న టీచర్ చే ఓనం పండుగకు గాను రూపొందించిన స్కిట్ ను ప్రదర్శించారు. మరియు బేబీ నిషిక పాశ్చాత్య డాన్స్ ను ప్రదర్శించారు. ఫాన్సీ డ్రెస్ లో భాగంగా విద్యార్థులు ధరించిన వివిధ రకాల కేరళ వేష వస్త్ర ధారణ అందరిని ముగ్ధులను చేసింది. తల్లి దండ్రులు సంతోషములో కేరింతలు మరియు చప్పట్లు తో అభినందించారు.ఈ సందర్భముగా అతిదులైన సుహా థామస్ మరియు శ్రీ. డేన్నీ మేథ్స్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భముగా విచ్చేసిన శ్రేయోభిలాషులైన డా. అపర్ణ, డా. శశికుమారి, సునంద, మాణిక్య ప్రభు, శంకర్, శ్రీనివాస్, డా. వాసుదేవ్ నాయర్ దంపతులను మరియు రేఖలను అనురాగ్ ఫౌండర్ డా. రామ్ శాలువాతో సత్కరించారు. చివరగా డా. రామ్ విచ్చేసిన అతిథులకు, తల్లిదండ్రులకు, టీచర్స్ మరియు సిబ్బందికి ఈ కార్యక్రమము ను విజయ వంతము కావించినందుకు అభినందిస్తూ ధన్యవాదములు తెలిపారు. అనంతరము ఓనం సందర్భముగా ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన 20 రకాల శుద్ధ శాకాహార వంటకాలను అందరికి అరటి ఆకులలో వడ్డించారు.

# చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా వైకుంఠధామాన్ని తీర్చిదిద్దుతాం - ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని "వైకుంఠ ధామాన్ని" మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో వైకుంఠ ధామాలను అభివృద్ధి పరిచామని, ఇందులో భాగంగానే ఇప్పటికే భగత్ సింగ్ నగర్ వైకుంఠ ధామంలో అనేక మౌళిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా స్మశాన వాటికలో పెరిగిపోయిన చెట్ల పొదలను తొలగింపుతో పాటు నీటి సౌకర్యం, స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులతో పాటు అన్నీ రకాల వసతులను ఏర్పాటుచేసి చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా



మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి, సదానంద్, చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్యా నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలు

● **ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**





**హైదరాబాద్ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : తెలంగాణ అగర్వాల్ సమాజం మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. పెద్ద సంఖ్యలో సమాజ సభ్యులు తమ కుటుంబాలతో పాల్గొన్నారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, నరేంద్ర గోయల్, సురేష్ అగర్వాల్, గోపాల్ మోర్, బద్రివిశాల్ బన్సల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహారాజా శ్రీ అగ్రసేన్ జీ 5149వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ చారి, మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి, అర్బన్ కంపెనీ సీఈఓ వరుణ్ ఖైతాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, అగర్వాల్ సోదరులందరికీ తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 5,000 సంవత్సరాల క్రితం మహారాజా అగ్రసేన్ స్థాపించిన సామాజిక సేవ, సమాజ అభివృద్ధి మరియు ఒక రూపాయికి ఒక ఇటుక అనే సూత్రాలు నేటికీ సంబంధితంగా ఉన్నాయని, మనం అందరినీ వెంట తీసుకెళ్తేనే సమాజం పురోగమిస్తుందని అన్నారు. వారి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, అగర్వాల్ సమాజం దేశ ఆదాయంలో 20 శాతం వాటాను అందిస్తుంద%అఖుతీబ%. అగర్వాల్ సమాజానికి చెందిన వ్యవస్థాపకులు మరియు వ్యాపారవేత్తలు కూడా తెలంగాణ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నారని మరియు రాష్ట్ర పురోగతికి సహాయపడటానికి భవిష్యత్తులో పెట్టుబడి పెట్టాలని మంత్రి పేర్కొన్నారు. అగర్వాల్ కమ్యూనిటీ ఆహారదానం, గోసంరక్షణ, వితంతు పెన్షన్లు మరియు మహిళా సాధికారత వంటి ముఖ్యమైన పనులలో నిమగ్నమై ఉంది. అగర్వాల్ కమ్యూనిటీకి తెలంగాణలో దాదాపు 300,000 మంది సభ్యులు ఉన్నారు మరియు కమ్యూనిటీ యొక్క 112 శాఖలు ఇతరులకు సహాయం చేయడంలో మరియు సేవ చేయడంలో చురుకుగా నిమగ్నమై ఉన్నాయి. అగర్వాల్ కమ్యూనిటీ యొక్క ప్రత్యేక లక్షణం ఏమిటంటే, వారి వద్దకు వచ్చే ఎవరూ ఖాళీ చేతులతో వెళ్లరు మరియు వారు ఉదార హృదయంతో పని చేస్తారు. ఒక విధంగా, స్టార్టప్‌ల భావన మహారాజా అగ్రసేన్‌జీ తన సమాజానికి ఒక రూపాయి మరియు ఒక ఇటుకతో మద్దతు ఇవ్వాలనే సూత్రం నుండి ఉద్భవించిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ వేణుగోపాలచారి అగ్రసేన్ జయంతి సందర్భంగా సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు, అగర్వాల్ కమ్యూనిటీ ఐక్యతతో పనిచేస్తుందని మరియు సేవా కార్యకలాపాలకు దోహదపడుతుందని, ఇది అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి "రైజింగ్ తెలంగాణ" లక్ష్యంలో పెట్టుబడి పెట్టడం ద్వారా రాష్ట్ర పురోగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ, తాను 81 రోజులు పదవిలో పూర్తి చేసుకున్నానని, ప్రస్తుతం రెండు లక్ష్యాలను కలిగి ఉన్నానని అన్నారు: ఒకటి సభ్యత్వ కార్యక్రమం ద్వారా 100,000 మంది సభ్యులను సంఘానికి చేర్చడం, మరొకటి డిసెంబర్ నాటికి ప్రారంభించనున్న ప్రివిలేజ్ కార్డ్ సౌకర్యం ద్వారా 400 మందికి పైగా సేవా ప్రదాతలను జోడించడం. ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారు. ఈ సందర్భంగా, సొసైటీ సలహాదారు బద్రివిశాల్ బన్సాల్ తన అభిప్రాయాలను తెలియజేస్తూ, సభ్యత్వ ప్రచారంలో వివిధ శాఖల సహకారంతో 11000 మంది కొత్త సభ్యులను చేర్చే లక్ష్యాన్ని సాధించామని అన్నారు. అందరి సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహ మంత్రి , జయంతి చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ సీమా జైన్ అందరినీ స్వాగతించారు మరియు దాతలు, స్పాన్సర్లు, సొసైటీ సభ్యులు మరియు అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీ డాక్టర్ గిరీష్ సంఘి మరియు అర్బన్ కంపెనీ సిఇఒ వరుణ్ ఖైతాన్ (అతని తండ్రి నరేంద్ర ఖైతాన్ అందుకున్నారు) అగ్రరత్నతో సత్కరించబడ్డారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విమానాశ్రయం డిఐజి ఎస్.కె. మోహంకా, కమాండెంట్ ఓం హరి, స్పాన్సర్లు వినోద్ అగర్వాల్, దీపాలి అగర్వాల్, అక్షయ్ పిట్టి, నరేంద్ర గోయల్, రాజేష్ కుమార్ అగర్వాల్, సునీల్ పటోడియా, వివేక్ సింగ్, అనిరుధ్ గుప్తా, వేదిక స్పాన్సర్ కిషన్ అగర్వాల్, సొసైటీ మాజీ అధ్యక్షుడు మరియు సలహాదారు బద్రివిశాల్ బన్సాల్, డాక్టర్ అంజని కుమార్ అగర్వాల్, చంద్రకాంత్ దకోటియా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి..

**నిర్మల్ , సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మార్క్ అవుట్, బేస్ మెంట్, తదనంతర నిర్మాణ దశలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోపు అనుమతులు పొందిన అన్ని ఇళ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వార్తాప్రభ హైదరాబాద్

## శ్రీ విజయ్ మెడికల్ , జనరల్ స్టోర్ లో అన్ని రకాల మందులపై 30% డిస్కౌంట్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూలూరుపాడు, మండల కేంద్రంలోని బస్టాండ్ కు ఎదురుగా ఉన్న శ్రీ విజయ్ మెడికల్ , జనరల్ స్టోర్ లో అన్ని రకాల మందులపై 30% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని శ్రీహరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో 24 గంటల వైద్య సదుపాయంతో పాటు, జ్వరాలకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు కేవలం 250 రూపాయలకే చేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని పరిసర ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరిన శ్రీహరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు

## జై శ్రీ విశ్వకర్మ స్వర్ణకార సంఘం తరపున పేద స్వర్ణకార ధర్మపత్ని కి ఆర్థిక సహాయం అందజేత



**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 23 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట షిరిడి హిల్స్ వాస్తవ్యులు స్వర్ణకారుడు ఈదులబాట చంద్రమౌళి చారి గత 20 రోజుల కిందట అకాల మరణం చెందారు. ఈ కారణంగా తన ధర్మపత్ని అయిన శివలక్ష్మికి జై శ్రీ విశ్వకర్మ స్వర్ణకార సంఘం తరపున ఆర్థిక సహాయంగా 15,500 రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో అధ్యక్షులు ప్రభు చారి సోనార్, ఉపాధ్యక్షులు వలబోజు శివ చారి, కోశాధికారి ఇబ్రహీం ఎండి, జనరల్ సెక్రటరీ నల్లనాగుల కృష్ణ చారి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ చారి, ప్రధాన సలహాదారులు విజయ్ కుమార్, ఉప సలహాదారులు గొల్లపల్లి సత్తిబాబు, ఉపకోశాధికారి తొగిటి రమేష్ చారి, సలహాదారులు వలబోజు భాస్కర్ చారి, బ్రహ్మచారి, రాధాకృష్ణ చారి, నాగేష్ చారి ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన మిథుల నగర్ ప్రజలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ మిథులానగర్ లో రెండు రోజుల క్రితం హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన మిథుల నగర్ ప్రజలు మంగళవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో మెరిసిన చెర్లపాలెం విద్యా కుసుమం ధర్మారపు లోకేష్



**తొర్రూర్ సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ)** దేశవ్యాప్తంగా వైద్య కళాశాల ప్రవేశాల కోసం నిర్వహించే అర్హత పరీక్షల్లో మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు యాకయ్య, మైహబూబా దంపతుల కుమారుడు ధర్మారపు లోకేష్ ఎంబిబిఎస్ సీటు సాధించాడు. లోకేష్ కు మంచిర్యాల మెడికల్ కాలేజ్ లో అడ్మిషన్ పొందాడు పేద కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ సీటును సాధించడంతో గ్రామస్తులు అభినందించారు. మంగళవారం వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి , యాకుబ్ రెడ్డి , యాదవ సంఘం అధ్యక్షులు మల్లయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాకయ్య. మాజీ ఉపసర్పంచ్ లు, మహేందర్, వెంకయ్య, ధర్మారపు వీరస్వామి, వీరెంకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొని సన్మానం చేసి సత్కరించారు. భవిష్యత్తులో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎడిటోరియల్

## ఏపీకి నెంబర్ వన్.... అదొక డిఫరెంట్ స్టోరీ

అదేంటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి రోజూ ఏపీ అగ్రగామిగా అన్ని రంగాలలో ఉండాలని కోరుతారు కదా. దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలని చెబుతారు కదా ఏపీ ఎప్పుడూ టాప్ ప్లేస్ లోనే ఉండాలని కూడా గట్టిగా కోరుకుంటారు కదా మరి అదేంటి ఏపీ నంబర్ వన్ అంటే నో చెప్పేస్తున్నారు అనుకోవచ్చు. పొర పడవచ్చు, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎపుడూ ఏపీ నెంబర్ వన్ గా ఉండాలని ఆకాంక్షించే నాయకుడే. అయితే అదే సమయంలో ఆయన ఏపీని ఇబ్బంది పెట్టే అంశాలలో రాష్ట్రం జీరో ర్యాంక్ లోనే ఉండాలని కోరుకుంటారు. ప్రజా కోణం లో నుంచి చూసి ఆలోచించే నాయకుల తీరు అలాగే ఉంటుంది. అందుకే నిండు సభలో బాబు ఏపీకి నెంబర్ వన్ ప్లేస్ వద్దే వద్దు అని అంటున్నారు. ఇంతకీ ఏపీకి దేంటో నెంబర్ వన్ ప్లేస్ వచ్చింది, ఏమిటి ఆ కథ అంటే అదొక డిఫరెంట్ స్టోరీ. తెలుసుకోవాల్సిందే ఏపీ అసెంబ్లీలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మీద జరిగిన చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం మీద పెడుతున్న శ్రద్ధ గురించి సర్కార్ తీసుకుంటున్న చర్యల గురించి సవివరంగా తెలియచేశారు. అదే సమయంలో ఆయన కొన్ని విషయాలలోమాత్రం ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. వాటి తీరు మారాలన్నది ఆయన ఆలోచనా విధానంగా అదే సర్కార్ లక్ష్యంగా కూడా చెప్పుకొచ్చారు. ఇక ఏపీ ఆరోగ్య సంరక్షణ కానీ ప్రమాణాలు కానీ చూసుకుంటే కనుక ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే మెరుగ్గా ఏపీలో ఆరోగ్య మౌలిక వసతుల కల్పన ఉందని బాబు వివరించారు. ఇక ఏపీలో మొత్తంగా ఒక లక్షా 15 వేల ,499 మంది డాక్టర్లు అలాగే, 70 వేల 43 మంది నర్సులు ఉన్నారని తెలిపారు. ఇక దేశంలో చూస్తే కనుక పౌరుల సగటు జీవిత కాలం 70 ఏళ్లుగా ఉందని బాబు చెప్పారు. అదే విధంగా ఏపీ వ్యాప్తంగా 78 శాతం డిజిటల్ హెల్త్ రికార్డులు చేశామని, త్వరలో హెల్త్ రికార్డులను 100 శాతం డిజిటలైజ్ చేస్తామని కూడా చెప్పుకొచ్చారు.అదన్న మాట మ్యాటర్. బాబు వద్దు అన్నది కూడా ఇదే. దేశంలో చూసుకుంటే కనుక ఏపీ సిజేరియన్ కాన్పులలో నంబర్ వన్ గా ఉందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేసారు. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఏపీలో చూసుకుంటే ఐదేళ్ల కాలంలో డాక్టర్లు సిజేరియన్ కాన్పులు ఎక్కువగా చేస్తున్నారని బాబు అన్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో పది శాతం జరుగుతున్నాయంటే తొంభై శాతం పైగా సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని ఆయన డేటా చెప్పారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు సభలో చేసిన కొన్ని వ్యాఖ్యలు అందరినీ ఆలోచింపచేసేలా ఉన్నాయి. ఆయన ఆవేదన మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ కూడా వ్యక్తం అయింది. భగవంతుడు ఇచ్చిన శరీరానికి అనవసరంగా ఆపరేషన్లు చేయడం సరికాదని బాబు స్పష్టం చేశారు.

## జాతీయ ఐక్యతకు హిందీ దోహదం

**కె బి ఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 23:(వార్తా ప్రభ ప్రతినిధి)**భిన్న భాషలు కలిగిన మనదేశ ప్రజలందరిలో సోదర భావం పెంపొందించి, ప్రజలందరికీ ఐక్యం చేసే శక్తి హిందీ భాషకు ఉందని కెబిఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. హిందీ సమారోహ్ సందర్భంగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యర్థుల అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ జాతీయోద్యమ సమయంలో జరిగిన హిందీ ఉద్యమం భారతజాతిని ఐక్యం చేయటంలో ఎంతో దోహదం చేసిందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ భాషలో ప్రావీణ్యత సాధించడం ద్వారా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం సాధ్యమవుతుందన్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రధమ బహుమతి పొందిన కటారి షణ్ముఖప్రియ, డిగ్రీస్థాయిలో ద్వితీయస్థానం సాధించిన ఎస్.కె.ఆసియా, అధ్యాపక విభాగంలో విజయం సాధించిన కె.శారదలను అభినందించి, బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పాత శివాలయం లో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి పూజలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ఎంతో పురాతనమైన శివాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న పరమేశ్వరుని మంగళవారం ఉదయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు జోగేశ్వరరావు, సుందర్ విజయ్ కుమార్, దర్శించుకున్నారు. పాత శివాలయం నటరాజ షణ్ముఖం ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వామి రాఘవేంద్ర శర్మ ఆలయం మర్యాదలతో దీనికి స్వాగతం పలికారు. స్వామివారు, అమ్మవారు, అయ్యప్ప తదితర దేవతామూర్తు లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి అర్చక స్వాములు స్వామి వారి ప్రసాదాలు అందజేసి, వేద ఆశీస్సులను అందజేశారు.

# భక్తులు కోరినన్ని లడ్డూ ప్రసాదం సిద్ధం...

● 11 రోజులకు 36 లక్షల లడ్డూలు ● మూలా నక్షత్రం, విజయదశమి రోజున ఉచిత లడ్డు ప్రసాదం పంపిణీ ● నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఉన్న ప్రత్యేకతలలో లడ్డు ప్రసాదం కూడా అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరు ఎక్కువ మొత్తంలో లడ్డూలు కొనుగోలు చేస్తారని, సాధారణంగా మామూలు రోజుల్లోనే లడ్డు ప్రసాదానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని, నవరాత్రి రోజులలో లడ్డు ప్రసాదం డిమాండ్ మరింత పెరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని శరన్నవరాత్రి ఉత్సవాలకు వస్తున్న భక్తులకు కోరినన్ని లడ్డూలు సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు. లడ్డు ప్రసాద తయారీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలకు 36 లక్షల లడ్డూలు అవసరమవుతాయని భావించి ఆ మేరకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎక్కువ అవసరమైతే తయారు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని దృష్టిలో లడ్డూలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. భక్తులకు ఆరోజు ఉచిత లడ్డు ప్రసాదం కూడా అందించడం జరుగుతుందన్నారు. రోజువారి రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని.. భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న ముడి సరుకుల నాణ్యత కూడా పరిశీలించారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో దేవస్థానం ప్రసాదం కేంద్రం సహాయక అధికారి ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**రియల్ టైం ఫీడ్బ్యాక్ ఆధారంగా సేవలు:** రియల్ టైం ఫీడ్ బ్యాక్ ఆధారంగా భక్తులకు సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించామని తెలిపారు.

# భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు కాంస్య పతకాలు

***ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టుకు నాలుగు పతకాలు***

***ఏపీ సాఫ్ట్ టెన్నిస్ సంఘ ప్రధాన కార్యదర్శి దిలీప్***





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొరియాలో ఈ నెల 13 నుండి 23 వరకు జరిగిన 9వ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టు నాలుగు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. మిక్సిడ్ టీమ్, పురుషుల టీమ్, మిక్సిడ్ డబుల్స్, పురుషుల వ్యక్తిగత సింగిల్స్ విభాగాల్లో పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. విజయవాడకు చెందిన ఎన్.అనూష భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మిక్సిడ్ టీమ్ విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అనూష ఇప్పటికే ఏషియన్ గేమ్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనూషను ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, వివిధ జిల్లాల సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# విజయవాడ ఉత్సవ్" విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపు.
● ఈనెల 28న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, 29న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాక



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఉత్సవ్ వేదికలపై జరుగుతున్న కార్యక్రమాలను భక్తులతోపాటు నగరవాసులు ఆహ్వానిస్తున్నారని, సాయంత్రం 6 గంటల తర్వాత నగర వాసులు ఉత్సవ్ లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తున్నారన్నారు. రేపు రాష్ట్రపతి సీకే రాధకృష్ణన్ రానున్న నేపథ్యంలో మంగళవారం పున్నమి ఘాట్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... %-%విజయవాడ ఉత్సవ్ విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ ఉత్సవం ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందని, ఈ ఉత్సవాలకు పలువురు గవర్నర్లు, కేంద్ర మంత్రులు హాజరవుతారని తెలిపారు. 28న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, 29న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొంటారని తెలిపారు. .అనంతరం స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల సందర్భంగా నగర ప్రముఖులందరూ ఒక సొసైటీగా ఏర్పడి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు విజయవాడకు మరింత శోభను తీసుకొచ్చాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాబృందాలు, సంగీత విద్వంసులను, వివిధ రంగాలకు చెందిన కళాకారులను ఆహ్వానించడం జరిగిందన్నారు. విజయవాడ ఉత్సవాలను నగరవాసులు తమ బంధుమిత్రులను ఆహ్వానించి భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న 3 వేల మంది కళాకారులతో బందర్ రోడ్డులో కార్నివాల్ పేరిట అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరుగుతుందన్నారు. విజయవాడ ఉత్సవ్ కు శ్రీకారం చుట్టిన ఎంపీ కేశినేని శివనాథ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోనుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వెంకన్న మాట్లాడుతూ...... భవిష్యత్ తరాలు చర్చించుకునేలా విజయవాడ ఉత్సవ్ కు స్వీకారం చుట్టి, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఘనత ఎంపీ కేశినేని శివనాథ్ కే దక్కుతుందన్నారు. ఉత్సవంతో నగరం ఖ్యాతి నలు దిశలా వ్యాపించిందని, చక్కని కార్యక్రమాన్ని చేపట్టిన ఎంపీని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. మైసూరు, హౌరా తరహాలో విజయవాడ ఉత్సవానికి గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రజల సహకరించాలని కోరారు. అమ్మవారిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి వస్తున్న భక్తులకు నగరవాసులు చక్కని ఆతిథ్యం ఇవ్వాలని, అలాగే అతిధులను గౌరవించాలని కోరారు.

**టిడిపీ రోష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ..** విజయవాడ ఉత్సవ్ ను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతదేశంలోని మొదటిసారిగా ఇలాంటి ఉత్సవం విజయవాడలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులతో పాటు నగరవాసులు సద్వినియోగం సూచించారు. విజయవాడ నగర ప్రతిష్ట, గొప్పతనం దేశవ్యాప్తంగా చాటి చెప్పాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఉత్సవ వేదికలపై జరిగే కార్యక్రమాలను ఆస్వాదించాలని కోరారు. .ఈకార్యక్రమంలో నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమలేష్, నగరాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బొడ్డుపల్లి శ్రీను, సురభి బాలు, కుంచం దుర్గరావు, హాజీజ్, జాహీద్, ఈగల సాంబ, ఎ.కొండ, క్లస్టర్ ఇన్చార్జులు ధనేకుల సుబ్బారావు, యేదుపాటి రామయ్య, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, టిడిపి నాయకులు గంగాధర రెడ్డి, సుభానీ, ఉమామహేశ్వరరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగాయత్రీ దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన శ్రీశ్రీశ్రీ గంగానమ్మ తల్లి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ లోని శ్రీశ్రీశ్రీ గంగా- దుర్గా- మారెమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో కొలువై ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి మంగళవారం శ్రీ గాయత్రీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దేవస్థానం ప్రాంగణంలో వందలాది మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు .ఆ ప్రాంతమంతా ప్రజల్లో భక్తి పారవస్యత సంతరించుకుంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముక్యంగా దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా చిన్నారులతో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఉదయం వందలాది మంది భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం వడ్డించారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ )ను మంగళవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మదేవర రత్నకుమారి,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,కూటమి నేతలతో కలిసి అందజేశారు.51 వ డివిజన్, వాగు సెంటర్ కు చెందిన శివరాత్రి దుర్గా( 41 ) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది .తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎల్ .ఓ. సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 1 లక్ష 83 వేల ఎల్. ఓ. సీ ను బాధితురాలికి ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు.త్వరితగతిన ఎల్. ఓ సీ .ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు గుర్రం కొండ, అవ్వారు బుల్లబ్బాయి , ధనేకుల వెంకట సుబ్బారావు, పేరా భక్తుల రమణ, పోతినీడి లోకేష్, షేక్ మధు మస్తాన్, స్వాతిరావు, షర్మిల, సుజనా మిత్రా కోఆర్డినేటర్ శివ కుమారి తదితరులు పాల్గొన్నారు. అమ్మ ప్రసాదం మహాద్భుతం..

## అమ్మవారి దర్శనానికి వచ్చిన దివ్యాంగులకు, వృద్ధులకు "సేవాదళ్" బృందం చేయూత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :,వార్తా ప్రభ ప్రతినిధి)**దుర్గ అమ్మవారి దర్శనానికి వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు పోలీసు సేవాదళ్ బృందాలు చక్కటి సేవలందిస్తున్నాయి. పదిమంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బృందాలు వేకువ జాము నుంచి రాత్రి దర్శనం పూర్తయ్యే వరకు దివ్యాంగులు, వృద్ధులు దర్శనం చేసుకోవడంలో సాయం చేస్తూ భక్తుల ప్రశంసలు పొందుతున్నాయి. నవరాత్రులలో రెండవ రోజైన మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని సేవించుకోవడానికి సత్తుపల్లి నుంచి ఎం. రజని అనే దివ్యాంగురాలు తన భర్త కృష్ణయ్యతో కలసి విజయవాడకు వచ్చారు. వృద్ధుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులో ఇంద్రకీలాద్రి పైకి చేరుకోగా, అక్కడి నుంచి చక్రాల కుర్చీలో సేవాదళ్ సభ్యులు ఆమెను దర్శనానికి తీసుకువెళ్లారు. పోలీస్ ఏఆర్ విభాగానికి చెందిన ముగ్గురు మహిళా సేవాదళ్ సభ్యులు తనకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారని, వారికి, పోలీస్ శాఖకు, దేవస్థానానికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కృష్ణయ్య-రజనీ దంపతులు చెప్పారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి రెండవ రోజు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నశ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, తెలిపారు. మంగళవారం భీమనవారిపేట పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు, నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో , , భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారి పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ సంవత్సరం దసరా 11 రోజులు రావడంతో 11 రోజులూ 11 అవతారాలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు ,

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా నవరాత్రులలో రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. గత ఐదేళ్లు రాష్టం విధ్వంసానికి గురైందని, కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అమ్మవారు అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అభిలషించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కలకత్తా తరహా బందరు కాళీమాత

**నగరంలో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు.**





**మచిలీపట్నం సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దుర్గాదేవికి అంకితం చేయబడిన పండుగ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా దసరా పండుగ జరుపుకుంటారు. ఈ దసరా పండుగ జరుపుకోవడంలో మచిలీపట్నంకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రత్యేక ఆచారాలతో సాంప్రదాయాలతో దసరా పండుగను బందరు ప్రజలు ఘనంగా జరుపుకుంటారు . దసరా పండగ ,దేవీ నవరాత్రుల పేరుతో తొమ్మిది రోజులు అమ్మవారిని శక్తి పఠాల రూపంలో వేషం ధరించి నవరాత్రులు జరుపుకుంటారు. నవరాత్రులు పండుగ సందర్భంగా నగరంలో పలుచోట్ల అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేస్తారు మరి కొన్నిచోట్ల అమ్మవారు వేషం ధరించి శక్తి పటం రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అసలు మచిలీపట్నంలో ఈ శక్తి పటాలు సంస్కృతి పరిచయం చేసింది మూడు తరాల క్రితం బొందిలి బుద్ధి సింగ్ (దాదా) అనే వ్యక్తి మచిలీపట్నంలో కొలువైన ఈడేపల్లి శక్తి గుడి దేవాలయం ను నెలకొల్పారు. మచిలీపట్నంలో దసరా మహోత్సవాలను నిర్వహించే విధానాన్ని పూర్తిగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.పురాతన ఆలయ స్థల పురాణం ప్రకారం మూడు తరాల క్రితం క్రీస్తుశకం 1862 లో మచిలీపట్నంను బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న రోజులవి. హిందూ సంస్కృతి సాంప్రదాయాలు తెలియని బ్రిటిష్ వారి కాలంలో పశ్చిమ బెంగాల్ మిలటరీ ఉద్యోగిగా బొందిలి బుద్ధి సింగ్ (దాదా సింగ్) అనే మిలటరీ ఉద్యోగి అమ్మవారికి పరమ భక్తుడు. ప్రతిరోజు పశ్చిమ బెంగాల్ కలకత్తాలో అమ్మవారి దేవాలయం కు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉండేవారు. ఉద్యోగంను మధ్యలోనే వదిలి తన సొంత గ్రామమైన మచిలీపట్నం కు ప్రయాణమై వెళుతున్న సమయంలో బొందిలి బుద్ధి సింగ్ భక్తిశ్రద్ధలను అమ్మవారు మెచ్చి తనతో పాటు మచిలీపట్నం కు వచ్చిందని ప్రచారం. దీనితో దాదా సింగ్ అమ్మవారి కి తాటి ఆకుల పందిరితో దేవాలయంను నిర్మించాడు.బ్రిటిష్ కాలం లో ప్రస్తుతం మచిలీపట్నం గా పిలుస్తున్న బందరు లో అనేక అంటూ వ్యాధులు ప్రబలటంతో అనేకమంది ప్రజలు మృత్యువాత పడటం జరిగింది. ప్రజల కోరికపై దాదా సింగ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అంటువ్యాధులను ప్రబలకుండా అరికట్టడంతో బ్రిటిష్ వారు మచిలీపట్నంలో ఈడేపల్లి నందు అమ్మవారి దేవాలయం ఏర్పాటు చేయడానికి అనుమతించారు. అప్పుడు పూర్తి స్థాయిలో దేవాలయంను నిర్మించారు. దాదా సింగ్ కలకత్తా నుండి అమ్మవారి రూపంను తీసుకువచ్చి ఈడేపల్లి సెంటర్ నందు అమ్మవారికి బ్రిటిష్ వారు సహాయంతో దేవాలయం నిర్మించాడని భక్తుల నమ్మకం.అప్పట్లో దసరా పండుగకు ప్రసిద్ధి చెందింది కలకత్తా నగరం. దసరా పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మచిలీపట్నం లో అమ్మవారికి పూజలు నిర్వహించేవారు.ఒకరోజు అమ్మవారు దర్శనంలో దాదా సింగ్ కు కలకత్తా తరహా దసరా ఉత్సవాలు జరిపించాలని అమ్మవారిని శక్తి పటం రూపంలో పూజించాలని ప్రవచించింది అప్పటినుండి నేటి వరకు 163 సంవత్సరాలుగా మొదటి తరం బొందిలి బుద్ధి సింగ్, రెండవ తరం దుర్గ సింగు , మూడవ తరం హరిప్రసాద్ సింగ్, నాలుగవతారం రవి కుమార్ సింగ్ ఇలా తరతరాలుగా అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. ప్రస్తుతం నాలుగోతరమైన రవికుమార్ సింగ్ వ్యవస్థాప కుటుంబానికి చెందినప్పటికీ మచిలీపట్నం నగరంలో ఈడేపల్లి సెంటర్ నందు దేవాలయంలో ప్రజలు అందరూ కలిసి పూజలు నిర్వహించి దసరా దేవీ నవరాత్రుల మహోత్సవాన్ని జరుపుతారు.మచిలీపట్నంలో శక్తి పటాల చరిత్ర రూపం ఈ విధంగా మొదలయ్యింది. ప్రస్తుతం దేవీ నవరాత్రులలో 25కు పైగా శక్తి పటాలు మచిలీపట్నంలో పూజలు అందుకోబడుతున్నాయి.దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అమావాస్య రోజున మొదలైన పూజలు 9వ రోజు దసరా పండుగ విజయదశమితో ముగుస్తోంది.

**మొదటి రోజు అమ్మవారికి దృష్టిని కలిగించడం... కంటిలో చుక్క.** మచిలీపట్నంలో దేవీ నవరాత్రుల భాగంగా నగరంలో పలుచోట్ల శక్తి పటాలను ఏర్పాటుచేసి దసరా ఉత్సవాలను ప్రారంభిస్తారు. దీనిలో భాగంగా అమావాస్య రోజైన మొదటి రోజున అమ్మవారికి దృష్టిని కలిగిస్తారు. ఈ సందర్భంగా అమావాస్య రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో మాంత్రికులు(అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే పూజారులు) కాపాలిక మంత్రాలు చదువుతూ స్మశానంలో దిగంబరులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి దృష్టిని కలిగిస్తారు దీనిని స్థానికంగా కంటిలో చుక్కగా పిలుస్తారు.

**మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతి దేవిగా అలంకరించబడతారు** దసరా ఉత్సవాలు మొదలై ఐదో రోజున అమ్మవారు మూలా నక్షత్ర సరస్వతి దేవిగా అలంకరించబడతారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరుతూ అమ్మవారిని పూజిస్తారు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తారు. సరస్వతి దేవి జన్మ నక్షత్రంగా మూలా నక్షత్రాన్ని భక్తులు భావిస్తారు. ఇదే రోజు మచిలీపట్నంలో ఉన్న శక్తి పటాలు ధరించినవారు అమ్మవారి వేషం ధరించి వాయిద్యాల తో నగరమంతా నృత్యం చేస్తూ పర్యటిస్తారు. బందర్ లో ఉన్న అన్ని శక్తి పటాలు కోనేరు సెంటర్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు చేసి తిరిగి దేవాలయానికి చేరతారు.

**పగటి వేషాలు.... దసరా వేషాలు.... దసరా మామూళ్లు** దసరా పండుగ సందర్భంగా కొంతమంది పేద ప్రజలు పగటి వేషాలు ,దసరా వేషాలు వేస్తారు. ఇది దసరా పండగకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఓరోరి బుడ్డోడా వగలమారి బుడ్డోడా.... నీ సోకు నా సోకు నేలపై తాటాకు అంటూ పాటలు పాడుతూ కొంతమంది చిన్నపిల్లలు ఒంటి నిండా బొట్టులు పెట్టుకొని ప్రత్యేక నృత్యం చేస్తారు. దీనికి కానుకగా కొంతమంది ఆ పిల్లలకు డబ్బులు ఇస్తారు. ఇలా పేద ప్రజలు దసరా పండుగను అందరితో కలిసి జరుపుకుంటారు. అదేవిధంగా పెద్దవారు చిన్న పిల్లలకు దసరా మామూళ్లు రూపంలో డబ్బులు ఇచ్చి పిల్లలను ప్రోత్సహిస్తారు.

**చివరి రోజు విజయదశమి. జమ్మి కొట్టడం** చెడుపై మంచి విజయం సాధించడానికి ప్రతీకగా శమీ సమయతే పాపం శమీ శత్రువినాశనం అర్జున ధనుర్ధారి రామసే ప్రియా దర్శనం. పాండవులకు, కౌరవుల కు యుద్ధం జరిగే సమయంలో పాండవుల వైపు న్యాయం ఉందని భావించి తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాయటం దీని అర్థం. దసరా నవరాత్రులలో చివరి రోజైన విజయదశమి రోజు మచిలీపట్నం నగరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు మొదలైన పూజలు మరుసటి రోజు ఉదయం 9 గంటలతో ముగుస్తోంది. బందరు లో ఉన్న అన్ని శక్తి పటాలు కోనేరు సెంటర్ వచ్చి నృత్య ప్రదర్శన చేస్తారు. దీనికి నగరంలో ఉన్న అన్ని శక్తి పటాలు పోటీ పడతాయి. శక్తి పటాలను ప్రత్యేకంగా అలంకరించి కోనేరు సెంటర్ తీసుకువచ్చి నృత్యం చేయడాన్ని స్థానికంగా జెమ్మి కొట్టడం అంటారు. ఈ కార్యక్రమం తో దసరా మహోత్సవాలు ముగుస్తాయి.ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున ఈ నవరాత్రులు ముగిసేంతవరకు పోలీసు బలగాలను నగరంలో మొహరింప చేస్తారు. చివరి రోజు విజయదశమి నాడు పోలీసులు 24 గంటలు ఉద్యోగం చేస్తూ ప్రజలకు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.



**మచిలీపట్నం సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్"లో భాగంగా 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతి వరకు జరిగే పోషణ్, మిషన్ శక్తి వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ఆధారంగా మచిలీపట్నం లోని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మహిళలకు సాధికారత కల్పించడం కుటుంబ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా వెల్ నెస్ క్లినిక్, ఎమ్ సిహెచ్ బ్లాక్, జిటిజిహెచ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ ఆశలత, ఓబీజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రోజాతో కలిసి ఈ ప్రచారానికి నోడల్ అధికారిగా ప్రారంభించారు.

## శ్రీ గాయత్రి దేవిగా దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ..



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 23( వార్త ప్రభ )** శరన్న వరాత్రులమహోత్సము లు సందర్భంగా రెండవ రోజు మంగళవారం పెనుగంచిప్రోలు పడమర బజారు అంబేద్కర్ డౌన్ సెంటర్ దగ్గర శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మండపం నందు పంచముఖాలతో శ్రీ గాయత్రి దేవి అవతారంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారు దర్శనమిచ్చారు.

## అక్షర సత్యము




భగవంతుని భక్తితో
శుద్ధమైన మనసుతో
కొలుస్తేనే దీవెన
అభివృద్ధికి వంతెన
దేవుడే ఉన్నతుడు
సృష్టి, లయ కారుడు
సర్వశక్తిమంతుడు
నిజముగా శ్రీమంతుడు
శరణన్న భక్తులకు
ఆపద్బాంధవుడు
గుండె గుడిని చేస్తే
నివసించే దేవుడు
దైవానికి నిత్యము
లోబడితే శుభములు
ఇది అక్షర సత్యము
బాగుపడును బ్రతుకులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

# గీతాంజలి శర్మ గొప్ప కార్యం- జిల్లా కలెక్టర్




**మచిలీపట్నం సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లాలో ప్రతి పనిని ఎంతో అంకిత భావంతో నెరవేర్చారని, అప్పగించిన పనిని నెరవేర్చడంలో గొప్ప కార్యశీలి అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గీతాంజలి శర్మకు జిల్లాలో చేసిన విశిష్ట సేవలకు గాను కృష్ణాజిల్లా తరపున సోమవారం రాత్రి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కృష్ణా జేసీగా ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావుతో పాటు కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఆర్డీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూర్వ జేసీ సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీతాంజలి శర్మ కృష్ణాకు జేసీగా రాకమునుపే గొప్ప కార్యశీలి అని, జిల్లాలో కూడా ప్రతి పనిని ఎంతో అంకిత భావంతో నెరవేర్చారని పేర్కొన్నారు. ఎంతో సున్నితమైన, పెద్ద నియోజకవర్గమైన గన్నవరం రిటర్నింగ్ అధికారిగా, ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారంలోనూ, బుడమేరు వరదలు ఎదుర్కోవడం, ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా చేపట్టటం, మసుల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ, రీసర్వే వంటి విధులు సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. టీం కృష్ణా చేసిన పనుల్లో సింహ భాగం జేసీకే చెందుతుందని అభినందించారు. భవిష్యత్తులో గొప్ప విజయాలను అందుకోవాలని కలెక్టర్ అభిలాషించారు.పూర్వ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఒక ఉద్యోగి చేసే ప్రతి పనికి సహకారం అందించడం తొలి నుంచే నేర్చుకున్నానని, దానినే నేను తిరిగి పొందానని అన్నారు. జిల్లాలో పనిచేసిన క్రమంలో ప్రతి అధికారి, ఉద్యోగి నుంచి ఎంతో సహకారం పొందానని అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.మంచి జిల్లా కలెక్టర్ కింద పని చేయటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను అని, ఆయన పని చేసే విధానం నుంచి ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకున్నానన్నారు. జిల్లా కలెక్టర్ ఎంతో నిబద్ధత, వినమ్రత, గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషి అని కొనియాడుతూ ప్రతి విషయంలోనూ మద్దతుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా జిల్లాలో జేసీగా పని చేయుటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. డీఆర్వో కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ.. గీతాంజలి శర్మ కృష్ణా జేసీగా పని చేసిన కాలంలో ఎలాంటి అహం లేకుండా విధులను సమర్ధవంతంగా నిర్వహించడంలో మేటి అని కొనియాడారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులైనా సమర్ధవంతంగా ఎదుర్కొని ఉత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తి అని పేర్కొన్నారు.ఇదే క్రమంలో కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గుడివాడ, ఉయ్యూరు, బందరు ఆర్డీవోలు జి బాలసుబ్రమణ్యం, బివిఎస్ హేలా షారోన్, కే స్వాతి, సర్వే ఏడి జోషిలా, డీఆర్డిఏ పీడీ హరిహరనాథ్, పర్యాటక శాఖ జిఎం రామలక్ష్మణరావు, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ రావు, పౌర సరఫరాల సంస్థ జిఎం శివరామ్ ప్రసాద్, పశు సంవర్థక అధికారి చిన నరసింహులు, డిఎస్డీఓ ఝాన్సీ లక్ష్మీ తదితర శాఖల అధికారులు పూర్వ జేసీతో పని చేసిన నాటి అనుభూతులను ఈ సందర్భంగా పంచుకున్నారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా వన్యప్రాణుల వేట

- అటవీశాఖ నిర్లక్ష్యం
- దుప్పిలను చంపి అక్కడే వండుకుని తింటున్న వేటగాళ్లు
- దూరప్రాంతాల నుండి వేటగాళ్లతో బేరాలు






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి అభయారణ్యంలో వన్యప్రాణుల వేట విచ్చలవిడిగా సాగుతోంది... మాంసాహారం కోసం కొందరు.. అక్రమ రవాణా కోసం ఇంకొందరు.... జీవనోపాధి కోసం మరికొందరు... వేట సాగిస్తున్నారు. వేటగాళ్ల బారి నుంచి వన్య ప్రాణులను రక్షించేవారు కరువయ్యారు. అటవీశాఖ నిర్లక్ష్యం కారణంగాకొండపల్లి రిజర్వు ఫారెస్టులో మూగజీవాల మనుగడకు ప్రమాదంగా మారింది. అభయారణ్యంలో చుప్పిలు, కణుజులు, అడవి గొర్రెలు, పందుల వేట ముమ్మరంగా సాగుతోంది. పన్యప్రాణుల వేట కోసం వేటగాళ్ళు ఉచ్చులు పన్నుతున్నారు. దుప్పిలు వేటగాళ్ల చేతికి చిక్కడం, భోజనంగా మారడం పరిపాటిగా మారిపోతోంది. ఆటవీ ప్రాంతంలోనే దుప్పి మాంసాన్ని వండుకుని, అక్కడే తినడం సంచలనం కలిగించింది. ఈ ఉచ్చుల్లో దుప్పిలు, కణుజులు పడుతున్నాయి. వాటిని పట్టుకోవటం, చంపి తినటం నేరమని తెలిసినా వేటగాళ్లు తగ్గట్లేదు. అటవీశాఖాధికారులు, ఫారెస్ట్ రేంజ్ అధికారుల ఉదాసీనత కూడా వీరికి వెసులుబాటుగా మారింది. ఇటీవల కాలంలో అభయారణ్యంలో ట్రెక్కింగ్, పురాతన ఆలయాల సందర్శనలకు వెళ్లేవారి సంఖ్య పెరిగింది. దీంతో వన్యప్రాణులను ఏవిధంగా వేటాడుతున్నారన్నది బాహ్య ప్రపంచానికి తెలుస్తోంది. భారీసంఖ్యలో అడవి జంతువుల కోసం వలలు పన్నటం, దుప్పి చర్మాలు, కళేబరాలు, ఉచ్చులు చూసినవారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొండపల్లి రిజర్వు ఫారెస్టులో వన్యప్రాణుల వేటపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.



## ఏటూరులో అధిక యూరియా వాడకం పై అవగాహన



**చేజర్ల సెప్టెంబరు 23 (వార్తాప్రభ)** మండలంలోని నాగులవెల్లటూరు ఏటూరు గ్రామా లలో అధిక యూరియా వాడకం వలన కలుగు పరిణామాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు.ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ అధికంగా యూరియా వినియోగం వలన నేలలో ఆమ్లతత్వం పెరిగి పోషకాలు అందుబాటులో లేకుండా ఉంటాయని తెలిపారు.నీటి మరియు నేల కాలుష్యం అధికమవుతుందని పేర్కొన్నారు.పైరు ఏపుగా పెరిగి చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తద్వారా పురుగు మందులు తెగులు మందులు అధికంగా వాడవలసి వస్తుందని తెలియజేశారు.అంతే కాకుండా వేసిన పంట పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడుతూ భూమి లేని కౌలు రైతులు సిసిఎస్ కార్డు పొందడం వలన ప్రభుత్వం పథకాలు రాయితీని పొందవచ్చు అని తెలిపారు.కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్ కార్డు పొందాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో విఏఏ జి.శ్రీను ఇమ్రాన్ ఖాన్ మరియు రైతులు పాల్గొన్నారు

## 9వ 11వ తరగతిలో ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకోండి

**కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇన్చార్జి కె.పార్వతి**

**నెల్లూరు సెప్టెంబరు 23 (వార్తాప్రభ)** జవహర్ నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ వారి ఆదేశానుసారం జవహర్ నవోదయ విద్యాలయం నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ సమితి స్కూల్లో 2026 - 2027 విద్యా సంవత్సరంలో 9వ తరగతి మరియు 11వ తరగతిలో ప్రవేశము పొందుటకు అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చివరి తేదీ 23 - 09 - 2025 నుండి 07-10-2025 వరకు పొడిగించడం జరిగినదని ఇది ప్రతి ఒక్క గమనించి ఆన్లైన్ లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని జవహర్ నవోదయ కృష్ణాపురం ప్రిన్సిపల్ ఇన్చార్జి శ్రీమతి కె.పార్వతి మంగళవారం తెలియజేశారు.మిగతా వివరాల కొరకు విద్యాలయ హెల్ప్ డెస్క్ నంబరు 9346022106 మరియు 89850075884 ద్వారా సంప్రదించగలరని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మాముడూరులో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం



**చేజర్ల సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)** 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా మంగళవారం మాముడూరు మరియు ఆదురుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తల్లులందరికీ కూడా పోషక విలువలు ఉన్న ఆహారం ఎలా తయారు చేసుకోవాలో ఏ విధంగా స్థానికంగా మనకు లభించే టువంటి చిరుధాన్యాలతో వంటలు ఎలా తయారు చేసుకోవాలనేటువంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు అంగన్వాడి సూపర్వైజర్ ఎం.పద్మ వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మాచారిణి దేవి గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దేవి కరుమారి అమ్మ శక్తి పీఠం లో దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మంగళవారం (రెండో రోజు) శ్రీ బ్రహ్మాచారిణి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.ధ్యానమ్‌లిదధానా కరపద్మాభ్యా మక్షమాలా కమండలూ ఎ దేవీ ప్రసీదతు మయి బ్రహ్మాచారిణ్యనుత్తమా మంత్రోచ్చరణతో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేలాదిమంది భక్తులు అమ్మవారి పూజలతో తరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శక్తి పీఠం ప్రాంగణంలో ఉన్న శ్రీ వారాహి అమ్మవారి కి వేలాదిమంది మహిళా భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

# 5 రోజుకి చేరిన స్థానిక లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ రిలే నిరాహార దీక్షలు

**తమ డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆగింది లేదు**

**అసెంబ్లీ లో తమ సమస్యపై ఎమ్మెల్యే మాట్లాడటంతో హర్ష**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద రవాణా టెండర్ వ్యతిరేకంగా స్థానిక లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు ఐదవ రోజుకి చేరాయి.తమ డిమాండ్లు పరిష్కారం జరిగే వరకు, తమకు న్యాయం లభించే వరకు పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు. కాలుష్య బారిన పడుతున్న తాము బూడిదలు డబ్బులు ఇచ్చి కొనుక్కోవడం అత్యంత దారుణం అని అన్నారు. కేవలం 12 కోట్లకు బూడిద కాంట్రాక్టు ధర దత్తం చేయటం దుర్మార్గమని చెప్పారు. స్థానికులకు అలాంటి ప్రయోజనం లేని నిర్ణయాలు తీసుకుంటున్న డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ యాజమాన్యం రావాలని డిమాండ్ చేశారు.తమ సమస్యపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అసెంబ్లీలో ప్రస్తావించడం పై హర్షం వ్యక్తం చేశారు లారీ, డ్రైవర్,ఓనర్లు మరియు స్థానిక ప్రజలు...తమ పోరాటంలో న్యాయం ఉందని.. అది నేర వేరే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# శ్రీ వాసవీ మాత ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు



కిర్లంపూడి సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 11 రోజులపాటు నిర్వహించే ఈ వేడుకలకు ఆలయ కమిటీ మరియు యూత్ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. గ్రంధి నాగేశ్వరరావు సుధారాణి దంపతులు పీటలపై ఆశీనులు కాగా ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల మురళీ శర్మ సౌజన్యంతో ప్రముఖ వేద పండితులు ఆరాధ్య లక్ష్మీనరసింహమూర్తి శర్మ, వెలవలపల్లి శ్రీ వర్ధన్ శర్మ ల బృందం ఈ వేడుకలను ప్రారంభించారు. విగ్నేశ్వర పూజతో ప్రారంభించి మండపారాధన, పంచగవ్య ప్రాసన, పార్థివ లింగానికి పంచామృతాభిషేకము, సూర్య నమస్కారములు, శ్రీ చక్ర అభిషేకము, శ్రీ చండీ సప్తశతి పారాయణం, శ్రీ చండీ హోమం, సహస్ర కుంకుమార్చన మహిళలచే సామూహిక లలిత సహస్రనామ పారాయణ వంటి కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 11 రోజులపాటు ప్రతినిత్యం ఇదే విధంగా నిర్వహించనున్నట్లు ఆలయ యూత్ కమిటీ వారు తెలిపారు. మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం సతీమణి ముద్రగడ పద్మావతి, కుమారుడు ముద్రగడ గిరిబాబు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు మహిళలు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# భయంతో పోలీసులు ఆశ్రయించిన నత్తగుల్లపాడు సర్పంచ్.

**పంచాయితికి పిలిసి నన్ను చంపాలని చూస్తున్నారు.**



**కైకలూరు సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం, నత్తగుల్లపాడు గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి సర్పంచి ముంగర రామకృష్ణ రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,వైయస్సార్సీపి ప్రభుత్వంలో నత్తగుల్లపాడు గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగిందని ఆ సమయంలో ఇంటి స్థలాలు లేని 40 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయించి, స్థలమును మట్టిబరంతు చేయడం జరిగిందని, తెలిపారు. దీనిపై గత ప్రభుత్వంలో గ్రామస్తుల మరి అధికారుల సమ్మతితోనే జరిగిందని, ప్రభుత్వం మారిన తర్వాత గ్రామంలో కొంతమంది ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు నాపై అకారణంగా ఆరోపణలు చేస్తూ గత ప్రభుత్వంలో ఖర్చు చేసిన నిధులను రానివ్వకుండా, అడ్డుతగులుతూ నాపై పలుమార్లు దాడి చేయడానికి ప్రయత్నించారని పేర్కొన్నాడు. దీనిపై కొల్లేరు సంఘ నాయకులను కలిసి జరిగిన విషయం చెప్పడంతో మాట్లాడదామంటూ భరోసా ఇచ్చినప్పటికీ,సమస్య పరిష్కారం కాకపోవటంతో స్థలాలు మంజూరు కాకుండా హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. దీనిపై నేనుకొల్లేరులో అక్రముగా సాగు చేస్తున్నటువంటి చెరువులను ఫారెస్ట్ అధికారులు కొట్టివేయాలని కోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. అధికారులు అక్రమ చేపల సాగు చేస్తున్న చెరువులను కొట్టివేయకపోగా, గ్రామస్తులను నాపైకి పంపి గొడవ చేయటానికి ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు చేశాడు. గతంలో చటాకాయ సర్పంచి కూడా ఇదే విధంగా పంచాయతీ ఉందంటూ పిలిచి ఆ గ్రామస్తులు మహిళలతో దాడి చేయించి ఆయన మనోవ్యాధనకు గురై, మానసికంగా ఆందోళనలో మృతి చెందడం జరిగిందని అదేవిధంగా నన్ను కూడా చంపేయాలని చూస్తున్నారని ఆరోపించాడు. రాత్రి నాపై దాడి చేయడానికి ఎన్డీఏ కూటమి నాయకులు వచ్చారని ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశానని పోలీసులు వచ్చి దాడి చేయడానికి వచ్చిన వారికి సర్ది చెప్పారని అన్నారు.జరిగిన విషయాన్ని పోలీసుల వద్దకు వచ్చి కేసు నమోదు చేయమని చెప్పి ప్రాధేయపడినప్పటికీ కేసు నమోదు చేయలేదని అతను ఆవేదన చెందాడు. ఇప్పటికైనా ఇరువర్గాలను కూర్చోబెట్టి కొల్లేరు పెద్దలు, నాయకులు వారి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు.

# జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన రాయపూడి వేణుగోపాల్



**అవనిగడ్డ: సెప్టెంబర్ 23(వార్తాప్రభ ప్రతినిధి)** మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక,,జనవాణి కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి,ప్రముఖ న్యాయవాది రాయపూడి వేణుగోపాల్ రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు లీగల్ టీం తరుపున రాయపూడి వేణుగోపాల్ రావు జనవాణి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు.సదరు అర్జీలను తదుపరి చర్యలు నిమిత్తం పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేసినట్లు రాయపూడి వేణుగోపాల్ రావు తెలిపారు.జనవాణి కార్యక్రమంలో పాల్గొని సేవలందించేందుకు అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవణ్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా రాయపూడి వేణుగోపాల్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు

**జానపద గీతాలు,హాస్య వల్లరితో ప్రేక్షకులను అలరించిన కళాకారులు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):** పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ దసరా ఉత్సవాలు రెండో రోజు కొనసాగాయి.మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు కార్యక్రమాలలో భాగంగా జానపద గీతాలు,హాస్య వల్లరి తో పాటు అనేక కార్యక్రమాలతో కళాకారులు ప్రేక్షకులను అలరించారు.చింతా రవి బాలకృష్ణ మోహినీ భస్మాసుర



నృత్య రూపకం,యడవల్లి వీరయ్య, మిరియాల ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. చదలవాడ బిఎస్ఆర్కే ఆనంద్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రెండవ రోజు ఉత్సవాలకు ప్రేక్షకులు భారీగా హాజరయ్యారు. ఉదయం సాయంత్రం అమ్మవారి విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్రావు (గాంధీ),టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, అధికారులు పాల్గొన్నారు.

# కంట పడిందా అది మాదే

**కొత్త గేటు వద్ద కొండ వాగు కబ్జా ప్రయత్నం**

**వీటిపిఎస్ అధికారుల తీరు పై స్థానికుల అగ్రహం**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గేటు సమీపంలో కొండ వాగు భూమి డాక్టర్ ఎన్టిటిపిఎస్ అధికారులు అక్రమంగా సర్వే నిర్వహించారు. జెసిపితో చదును చేసి స్థలంపై ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేరువైన మాదే, వాగైన,బడైనా గుడైనా, చర్చి అయినా, వక్ఫుర్డ్ స్థలమైన, చివరికి స్మశానమైన మాదే అంటూ కబ్జా చేస్తున్నారని వాపోతున్నారు.ఇటీవల కొండపల్లి గజరాజు చెరువు మాదేనని అక్కడ చర్చి, గుడి, దర్గా ఆస్థానం, సచివాలయం, ఈఎస్ఐ హాస్పిటల్, మావే తొలగించాలంటూ నాన్న యాగి చేసిన వీటీపీఎస్ అధికారుల కన్ను ఇప్పుడు కొండ వాగు పై పడింది.... అసలే కొండపై నీళు ్ళ ఎటు పోవాలో తెలియక ఊర్లు మునిగిపోతుంటే.. వాగు మింగేయాలని చూస్తున్నారు.రికార్డుల ప్రకారం కొండ వాగు సర్వే నెంబర్ లో ఉన్న భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు వీటిపిఎస్ అధికారులు. అసలు వీటీపీఎస్ కు ఈ స్థలాలు ఎలా వచ్చాయి, ల్యాండ్ పూలింగ్ లో ఉన్న నిబంధనలు ఏంటి, ల్యాండ్ అక్వేరియం అంటే ఏంటి, ఏదో నకిలీ పత్రాలు చూపించి, ల్యాండ్ పోలింగ్ జరిగిందంటూ అపోహ కల్పించి స్థలాలు కబ్జా చేయాలని చూస్తున్న వీటీపీఎస్ పై అధికారులపై స్థానిక ప్రజలు తిరగబడుతున్నారు. వీటి అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.



**తొర్రూర్ సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర కేంద్రంలోని ప్రజా భవన్ లో ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు వినతిపత్రం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలని ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు.గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హోదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసే వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరి 1 ప్రకారం 15600, కేటగిరి 2 ప్రకారం 19500, కేటగిరి 3 ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని అన్నారు. స్పందించిన ప్రజా పాలన భవనం ఇంచార్జ్ చిన్నారెడ్డి శ్రీధర్ సార్లు పెండింగ్ మూడు నెలల వేతనాలను దసరా పండుగలోపు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదుట్ల కుర్మయ్య రాష్ట్ర నాయకులు గుండాల సోమనర్సయ్య సుబ్బయ్య సుశాంత్ గట్టమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఘనంగా నవరాత్రి, బతుకమ్మ, సెలబ్రేషన్స్

**ఆకట్టుకున్న ఒడిసి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు**







**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ ,దసరా సెలబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు.బనారస్, చెందేరి,కోట, గుజరాతీ,ఉప్పాడ, బనారస్,కాశ్మీరీ ,మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.ఒడిసి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.దేబస్రి పట్నాయక్ బృందం ఒడిసి నృత్యం లో నవదుర్గ,స్థాయి,జనసమ్మోహినీ మొదలైన అంశాలను నీలాంజన,అనన్య,స్వాతి,సోనాలి,యుక్తి నందు మొదలైన వారు ప్రదర్శించారు.దుర్గేష్ నందిని శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు గణేశా పంచరత్న,జయము జయము,శారదా భుజంగం, హంసానందిని తిల్లాన,కామాక్షి స్తుతి,దశావతరం అంశాలను కళాకారులూ గాయత్రీ,ఫణి, సూరజ్,షణ్ముఖి,సంయుక్త, అంజనీ,జయ,దివ్య మొదలైన వారు ప్రదర్శించారు.శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి మెయిన్ లాన్ లో ఆడుకున్నారు.

# రెండో రోజుకు కాంట్రాక్టు కార్మికుల రిలే దీక్షలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కె - 215) కార్యాచరణలో భాగంగా ఎన్టీటీపీఎస్ అకౌంట్స్ ఆఫీస్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి నేరుగా వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. శిబిరంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం సభ్యులు చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, శంకర్, ప్రసాద్ నాయక్, జయరామ్, సుధీర్, వెంకటరావు, జానీ బాషా, రామాంజనేయులు, బ్రూస్లీ, దుర్గారావు, రమేష్, శ్రీనివాసరావు, భార్గవ్, వాసు, వెంకట పద్మారావు కూర్చున్నారు. టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు రామినేని రాజా, బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుధీష్ణ, ప్రధాన కార్యదర్శి దాము భవానీ, బొర్రా ప్రవీణ్, కూనాల యుగంధర్, వెంకట పద్మారావు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడు పర్వతనేని సాంబశివరావు, ఏపీ జెన్ కో రాష్ట్ర అధ్యక్షుడు అలపాటి శివనాగేశ్వరరావు, పి.వి.సత్యనారాయణ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దర్శనపు స్వతంత్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, రత్న శేఖర్, రాజేష్, నాగుల్ మీరా, స్వామి, విజయ్ కుమార్, రమేష్, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక ఆత్మహత్య.



**మచిలీపట్నం సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఓ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలిక సోమవారం సాయంత్రం మల్కా పట్నం పీకేఎం కాలనీ లో ఆత్మహత్య చేసుకుని బలవన్మరణంకు పాల్పడింది. మృతికి కారణం తెలియాల్సి ఉంది. ఒకవైపు తల్లి మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడిందని కొంతమంది చెబుతుంటే, మరోవైపు యువకుడు వల్లే తన కూతురు ఆత్మహత్య కు పాల్పడి మృతి చెందిందని తల్లి ఆరోపించింది.సేకరించిన వివరాల ప్రకారం పీకేఎం కాలనీ కు చెందిన మైనర్ బాలిక పదో తరగతి చదువుతోంది. పాఠశాల పదో తరగతి చదువుతున్న మైనర్ బాలిక కు ఒక యువకుడితో పరిచయం అది ప్రేమకు దారి చేసింది. ప్రేమ వ్యవహారంపై స్పందించిన మైనర్ బాలిక తల్లి బాలికను మందలించడంతో మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందింది. మైనర్ బాలిక మృతిపై పోలీసులు పూర్తి విచారణ చేసి మైనర్ బాలిక ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మచిలీపట్నం పోలీసులు

## రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల అభినందన సభ



**మచిలీపట్నం సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారంను ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పుర ప్రముఖులు పాల్గొన్నారు. నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షురాలుగా దేసు నీరజ ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా మరో పదకొండు మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, బత్తిన దాస్, మాజీ మచిలీపట్నం మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రసంగంపై హర్షం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):**జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో కొండపల్లి డాక్టర్ ఎన్టిటిపిఎస్ కాలుష్యంపై మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రసంగంపై హర్షం వ్యక్తం చేశారు కొండపల్లి డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య నియంత్రణ పోరాట సమితి అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిలాడుతున్న బాధితుల గురించి పట్టించుకునే నాథుడు లేడని, ఇప్పుడు అసెంబ్లీలో కాలుష్యంపై మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ చరిత్ర సృష్టించారని అన్నారు. వీటిపిఎస్ కాలుష్య బాధిత గ్రామాలు ఎమ్మెల్యే కు రుణపడి ఉంటాయన్నారు. గత కొద్దికాలంగా ఎన్టిటిపిఎస్ కాలుష్యంపై పోరాడుతున్న కాలుష్య నియంత్రణ పోరాట సమితి తరఫున, బాధిత గ్రామ ప్రజల పక్షన ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల పక్షాన నిలిచిన నిజమైన నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ అని అన్నారు. ఆయన సారథ్యంలో తప్పకుండా అందరికీ న్యాయం జరిగుతోందని ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 23, (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. ప్రాంతంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# శ్రీ కొండలమ్మకు విశేషాభిషేకాలు, హెూమాలు...





**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో అమ్మవారికి శ్రీదేవి శరన్నవరాత్రుల మహెూత్సవముల్లో భాగంగా మంగళవారం విశేషాభిషేకాలు, హెూమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), మాజీ సర్పంచి కొడాలి రామరాజు దంపతులు, సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్%-% అఫీషియో మెంబర్ శ్రీ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మచే శ్రీ అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. సహస్రనామ కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్రహవనములను చేపట్టారు. అనంతరం భక్తులు అందరికి దేవస్థానము సిబ్బంది ప్రసాదములు అందజేశారు.

# స్వస్థ్ నారీ-సశక్తి అభియాన్ - బొమ్ములూరు లో ప్రత్యేక వైద్య శిబిరం





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కృష్ణ జిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు ఆదేశాల మేరకు మండల వైద్య శాఖ అధికారులు, పంచాయితీ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ-సశక్తి అభియాన్ - ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం గ్రామంలో ఉన్న మెడికల్ సబ్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వంలో స్త్రీని స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యంగా గౌరవ ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని మహిళల కోసం,పేదవారి కోసం తీసుకొచ్చారని, ఈ సదస్సుల యొక్క ముఖ్య ఉద్దేశం,మహిళలు ఆసుపత్రులకు వచ్చేలా ప్రోత్సహించి,ఈ మెడికల్ క్యాంపులో సాధారణ ఆరోగ్య పరీక్షలతోపాటు, గైనకాలజి చెకప్ లు, గర్భశయ క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు, గుండె జబ్బు పరీక్షలు,మధుమేహం నోటి క్యాన్సర్, మానసిక వైద్య సేవలు తదితర ఆరోగ్యపరీక్షలను నిర్వహించారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులందరూ ఉపయోగించుకొన్నారు. అలాగే అంగన్వాడి సిబ్బంది మహిళలకు బాలింతలకు తీసుకునే ఆహారం,ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పదార్థాలను ఒక స్టాల్ గా ఏర్పాటు చేసి అక్కడికి విచ్చేసిన మహిళలకు వాటి ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటూరు విజయ్ భాస్కర్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గుళ్ళపూడి ప్రసాద్, తెలుగు దేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజేష్ నాయకులు,కార్యకర్తలు,అంగన్వాడి వర్కర్లు ,టాటా ట్రస్ట్ సిబ్బంది, పీహెచ్ సి ఉద్యోగులు,. గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లోకి వెళ్తున్నామని వెల్లడి





**విజయవాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** "ఆకలితో ఎవరు ఇబ్బంది పడకూడదు" అనే లక్ష్యంతో ఫుడ్ ఫర్ ఎవ్రి వన్ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించినట్లు సంస్థ నిర్వాహకులు రాయపురెడ్డి స్వరూప్, షేక్ అమీర్ తెలిపారు. ఇప్పటి వరకు వేలాది మంది ఆకలి తీర్చగలిగామని పేర్కొన్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్లు, మెడికల్ క్యాంపులు, విద్యార్థులకు క్రీడా పరికరాలు, భోజనాలు అందించామని వివరించారు. గుణదల విజయ మేరీ అంధుల పాఠశాలలో ఫుడ్ ఫర్ ఎవ్రి వన్ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించారు. సంస్థ నిర్వాహకులు రాయపురెడ్డి స్వరూప్, షేక్ అమీర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దివ్యాంగులకు వీల్‌చైర్లు, మెడికల్ క్యాంపులు, విద్యార్థులకు క్రీడా పరికరాలు, భోజనాలు అందించామని వివరించారు. ప్రతి నెలా అవసరమైన వారికి భోజనాలు, మౌలిక వసతులు అందిస్తూ వస్తున్నామని చెప్పారు. "ఆకలితో ఎవరు ఇబ్బంది పడకూడదు" అనే లక్ష్యంతో సంస్థను ప్రారంభించామని, సభ్యులు, దాతలు, మద్దతుదారుల సహకారంతో ఇప్పటి వరకు వేలాది మంది ఆకలి తీర్చగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్, వీఎస్పీ ప్రసాద్, అమ్మాజీ, ఆరిఫ్, భాగ్యరాజు, నరేంద్ర, అనంత్, సాజిద్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నుంచి రక్షించాలంటూ వినతి పత్రం ఇచ్చిన మైనార్టీ నాయకులు



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** పట్టణం లోని 10, 11, 12 వార్డుల్లో నెలకొన్న వీధి కుక్కల సమస్యను తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ మైనార్టీ నాయకులు షేక్ బాజీ, షేక్ షమ్మ తదితర నాయకులు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ బాజీ మాట్లాడుతూ సోమవారం రాత్రి వీధి కుక్కలు దాడులు వేలాది రూపాయల విలువైన పెంపుడు ఈము కోళ్లు మరణించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వీధి కుక్కల దాడులు 10, 11, 12 వార్డుల ప్రజలు గాయాల బారిన పడడమే కాకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్య ఒక్క ఈ మూడు వార్డులకే కాదు.. పట్టణ వ్యాప్తంగా ఉందని అధికారులు మా సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ పండుగ

**-బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ**



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** జీఎస్టీ పండుగ దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు సెంటర్ నందు జీఎస్టీ ని సోమవారం నుంచి తగ్గింపు పన్నులతో అమలు చేస్తున్న సందర్భంగా ప్రజల తరపున కృతజ్ఞతతో కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్ గారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాంల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పాలాభిషేకం చేసి ప్రసంగిస్తూ ఇది సామాన్యుల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉన్న అనుబంధానికి నిదర్శనమని కొనియాడారు. నిత్యవసరాలు వస్తువులు విలాసవంతమైన వస్తువులు సైకిళ్లు మోటార్ సైకిల్లు కార్లు పేద మధ్యతరగతి జీవితాలతో ముడిపడి ఉన్న ప్రతి ఒక్క వస్తువుని జీఎస్టీ స్లాబులను తగ్గించి పేద ప్రజల ఇళ్లల్లో సంతోషాన్ని నింపారని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి దిలీప్ మాట్లాడుతూ మూడుసార్లు ముఖ్యమంత్రిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మనందరం ఆశీస్సులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గవిన్నేని రామారావు, గుడ్లవల్లేరు మండలం పార్టీ అధ్యక్షులు శేషం నగేష్ బాబు, బొద్దు సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్నేరు రమేష్, అడ్వకేట్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవతా గుడివాడ వారిచే అన్నదాన కార్యక్రమం



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** స్థానిక ఎజీకే స్కూల్ ప్రక్కనగల అన్న క్యాంటీన్లో మానవత సభ్యులు చెన్నై వాస్తవ్యులు రామకృష్ణారావు -లక్ష్మి దంపతులు.. వారిరువురి తల్లిదండ్రులైన పొట్లూరి సీతారామదాసు -కమలాదేవి దంపతులు మరియు వైవి చలపతిరావు -సీతారత్నం దంపతుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి అధ్యక్షత వహించగా ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరు వీర శేషగిరిరావు గారు ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి.. మరియు మానవ స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ చైర్మన్ వేణుగోపాల్ రావు, సెక్రటరీ నందమూరి పద్మజ, వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, కోన రామారావు నాగేశ్వరరావు.. చలసాని ఆంజనేయులు రత్నకుమారి దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించి పెద్దలను జ్ఞాపకం చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని నవతరానికి మెసేజ్ ఇవ్వడం జరిగినది. వారి తల్లిదండ్రులకు ఆత్మలు శాంతించాలని శాంతి పొందాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కోరుతున్నది.



కృష్ణా జిల్లా, గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం.. గుడివాడ వాస్తవ్యులు నర్రం పద్మావతి రూ॥ 10,116/-లు విరాళముగా చైర్మన్ సాయన రాజేష్, ఈఓ యార్లగడ్డ శ్రీనివాసరావులకు అందచేస్తున్న దృశ్యం. ఈ సందర్భముగా వారిని కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, వీరమాచనేని శైలజ, సాసుపల్లి శారద, అర్చకులు శేష వస్త్రం, ప్రసాదం అందచేసియున్నారు.

**-గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :**

# గుడివాడలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి మహెూత్సవాలు








**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** పట్టణంలో దసరా ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దుర్గమ్మని భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాల రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.. గుడివాడ పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక శ్రీ రాజ్యలక్ష్మి శరన్నవరాత్రి మహెూత్సవములలో భాగముగా శ్రీ ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చుచున్నారు. రైతులకు సకాలంలో వర్షములు కురిసిన అధిక దిగుబడులు పొందు విధముగా శ్రీ అమ్మవారి కరుణాకటాక్షములు కలగజేయాలని కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల రెండో రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల మూడో రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా లు తెలియజేశారు. గౌరీశంకరస్వామి వారి ఆలయంలో శ్రీ గాయత్రి దేవిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల రెండో రోజు శ్రీ మంగళ గౌరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు. ఏడవ వార్డు కొత్తపేటలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీ గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు వటెం హేమంత రవికుమార్ శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ వేడుకల్లో శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ సభ్యులు, కొత్తపేట యూత్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పిన్నమనేని నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ నాగ దుర్గ దేవి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దవీది 8వ వార్డు లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వడ్డపోలమాంబ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా 2వ రోజు అమ్మవారిని శ్రీ పార్వతి దేవి అవతారంగా ప్రజలకు భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఈ పూజాది కార్యక్రమాల్లో వడ్డాది బాల వెంకటేశ్వర్లు (బాలాజీ) లలిత ప్రియ దంపతులచే అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో గుడి నిర్వాహరాలు ధనాల సత్తమ్మ, డాక్టర్ శ్రీను, మరియు వార్డు ప్రముఖులు, భక్తులు అందరు పాల్గొని అమ్మవారి కరుణాకటాక్ష కృపకు పాత్రులయ్యారు.

# అంగన్వాడీల స్థానిక ఉత్పత్తులు, బొమ్మల తయారీ పోషకాహార పదార్థాలపై అవగాహన..




**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** గుడివాడ అర్బన్ ఏరియా పరిధిలోని గుడివాడ -2 సెక్టార్ లో గల ఎన్టీఆర్ కాలనీ - 1, 4 సెంటర్స్ నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం ప్రోగ్రాం సందర్భంగా ఐ.డి.డి.ఎస్ సూపర్‌వైజర్ ఏ. జయంతి గర్భవతులు మరియు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భాధారణ సమయంలో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవలెనని సూచించారు. ఎటువంటి జింక్ ఫుడ్‌ను తినవద్దని హెచ్చరించారు. అటువంటి ఫుడ్‌ను తినడం వలన బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడే ఇబ్బందులు ఎదురౌతాయనీ అన్నారు. మొదటి 3 సం॥లలో పిల్లలకు అందించిన ఆహారం వారి మెదడు శక్తిని 85శాతం అభివృద్ధి చెందుతుందని బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆసియాబేగం, ఏ అప్పాయమ్మ సహయకురాళ్ళు ఎం. పావని, ఈ. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరాంపురం, 9వ వార్డ్‌ల పరిధిలో.. :** గుడివాడ అర్బన్ ఏరియా పరిధిలోని శ్రీరాంపురం, 9వ వార్డ్‌ల పరిధి లోని అంగన్‌వాడీ సెంటరులలో పోషణ మాసోత్సవాలలో భాగంగా పిల్లలకు ఆధునిక విద్య గురించి మరియు పిపి 1, పిపి 2 బుక్స్ గురించి తల్లులకు అవగాహన కలిగించారు. పిల్లలకు 5సం॥ లోపు బ్రెయిన్ డెవలప్‌మెంట్ 85శాతం అవుతుందని విశదీకరించారు. అలాగే 3సం॥ లోపు పిల్లలకు బాలామృతం వల్ల ఉపయోగాలు తెలియజేసారు. అలాగే 0 నుండి 06 మీ॥ పిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి కూడా వివరించారు. పై కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సి.డి.పి.ఓ) విజయ ఫోరెన్స్, సూపర్‌వైజర్ జయంతిలు పాల్గొని ఆ ప్రాంతంలోని తల్లులకు అవగాహన కలిగించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం దేవకి, అంగన్‌వాడి టీచర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

# బాలుడు కు ఊపిరి అందించిన సానా ఫౌండేషన్



**కాకినాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** చిన్ననాటి నుంచే తీవ్రమైన ఆరోగ్య సమస్యతో మంచానికే పరిమితమైన 14 ఏళ్ల బాలుడు ప్రేమ్ ప్రాణాలను కాపాడేందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ముందుకు వచ్చారు. వైద్యుల సూచన మేరకు ప్రేమ్‌కు నిరంతర ఆక్సిజన్ అవసరం కావడంతో, సతీష్ బాబు తన సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల విలువగల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి, బాలుడికి ఊపిరి పోశారు. పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన సుజాతకు ఏకైక కుమారుడు ప్రేమ్, పుట్టిన ఆరు నెలల నుంచే చిన్న మెదడు సమస్యతో బాధపడుతున్నాడు. ఇప్పటివరకు కుటుంబం దాదాపు ?12 లక్షల వరకు వైద్యం కోసం ఖర్చు చేసినా, ప్రేమ్ పరిస్థితి మారలేదు. ఈ క్రమంలో, సుజాత తమ్ముడు రామకృష్ణ వివాహం చేసుకోకుండా తన సంపాదన అంతా మేనల్లుడి చికిత్సకు వెచ్చిస్తూ తోడ్పడుతున్నారు. ప్రభుత్వం అందించే వికలాంగుల పెన్షన్ సరిపోకపోవడంతో, వైద్య ఖర్చులు మోయలేని స్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రామకృష్ణ, ప్రేమ్ పరిస్థితిని సానా సతీష్ బాబు నిర్వహించే ప్రజాదర్బార్లో వివరించగా, వెంటనే స్పందించిన ఎంపీ సతీష్ బాబు, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ద్వారా అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు స్వయంగా ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ప్రేమ్ మేనమామ రామకృష్ణ కు అందజేశారు. ఇటీవల ప్రేమ్‌కు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేయడంతో పాటు, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, ఎంపీ కార్యాలయ సిబ్బంది చింతపల్లి అర్జున్ కలిసి బాలుడు ఇంటికి వెళ్లి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ వినియోగాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే ప్రేమ్ ఆరోగ్య పరిస్థితిని మేనమామ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ "నా మేనల్లుడు ప్రాణాలు నిలుపుకునేందుకు అత్యవసరమైన లక్ష రూపాయల విలువ గల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి ఊపిరి పోసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారికి, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

# టూ వీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** ది గుడివాడ టూవీలర్ మెకానిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సత్యనారాయణపురం కిన్నెర కాంప్లెక్స్ లోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చెరుకూరి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడిగా అన్సారి, కార్యదర్శిగా వి సింహాచలం, కోశాధికారిగా పినపాల మధులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. గుడివాడ లోని మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా అందరం ఐక్యంగా ముందుకు సాగుతామంటూ అసోసియేషన్ సభ్యులందరూ ఒకరి చేతిని మరొకరు పట్టుకుంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు కొండపల్లి మధుబాబు, రవి, శ్రీను మేస్త్రి, మరియు గుడివాడ పట్టణాన్ని చెందిన మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో 2డి ఎకో సేవలు ప్రారంభం



**కాకినాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో 2డి ఎకో గుండె వైద్య పరీక్షలు మంగళవారం నుండి తిరిగి ప్రారంభమయ్యాయి. గత కొంత కాలంగా ఆగిపోయిన కార్డియాలజీ సేవలు ఇప్పుడు ఇన్ సోర్సింగ్ విధానంలో జరిగే విధంగా ఈ పరీక్షలు సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి చొరవతో 2డి ఎకో సేవలు ప్రారంభ మయ్యాయని డా. ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయ అధికారి డా. వర ప్రసాద్ తెలిపారు.ఒక్క రోజునే 30 మందికి 2డి ఎకో పరీక్షలు చేయడం జరిగిందని తెలియచేశారు.

